www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | బుధవారం | 06 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

# దేశంలో కులవివక్ష కులవ్యవస్థ ఉంది



## కులగణన ద్వారా వివక్షను రూపుమాపుతాం

## తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం


- ప్రక్రియ ద్వారా అన్ని కులాలకు న్యాయం
- దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత
- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది.
- ప్రశ్నలను అధికారులు కాదు, సామాన్యులే నిర్ణయించాలి
- కులగణన అవసరాన్ని పార్టమెంట్లోనే ప్రస్తావించా
- అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల పరిమితినీ ఎత్తేస్తాం
- దేశం గురించి నిజం చెబితే విభజనకారుడనే ముద్ర
- మేధావులు, బీసీ సంఘాలతో ముఖాముఖిలో

హైదరాబాద్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విఎ "క్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరా లుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆ యన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తా వించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యా ఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆది దర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్ పల్లిలో నిగాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే.. దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. . భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు దేశంలో కులవివక్ష, కులవ్యవస్థ ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సి ఉందన్నారు. కులగణనతో అభివృద్ధి, రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ ఉంది విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని... దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాందీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.

# సమగ్రసర్వేకు సర్వం సిద్ధం

## నేటి నుంచే వివరాల సేకరణ కులగణన కోసం ఒంటిపూట బడులు

హైదరాబాద్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చే సింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొ త్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. ఈ ప్రక్రియ కోసం ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా..అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించి దానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుం చి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయం సహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్,



సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది. ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్రూం, మరుగుదొడ్డి ఉన్నాయా. ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరా లు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతిని ధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే

# సిఐటియు ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ధర్నా



హత్నూర,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : ఆటో కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరగబోవు మహా ధర్నాకు మద్దతుగా మంగళవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆటో కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉచిత బస్సులు నడుపుతూ ఆటో కార్మికుల పొట్ట కొట్టడం సమంజసం కాదని అందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఆటో కార్మికుల కుటుంబాలు నడవాలంటే నెలకు 12 వేల రూపాయలు ఇచ్చి ఆర్టిఏ పోలీస్ ఎలాంటి ఫైన్ వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మోటార్ ట్రాన్స్పోర్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కోనంపేట శేఖర్, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి రాజు, వెంకటేష్, రాజు, సుల్తాన్, మొయినుద్దీన్, వెంకటేష్, సూర్య నాయక్, బద్రి, షరీఫ్, శ్రీనివాస్, నర్సింలు, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

---

# కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్న రైతులు

**- ఇప్పటికి 15 రోజులు అవుతున్న కొనుగోలు చేయని అధికారులు**

**- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని సంబంధిత అధికారులు**



పుల్కల్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండలంలో ఇటీవల రైతులు తమ వరి ధాన్యాన్ని కోసి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి సుమారు 20 రోజులు గడుస్తున్న ఏ ఒక్క సెంటర్లో వరి ధాన్యాన్ని దూకం లేకపోవడం ఎంతవరకు సమన్వయసమని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని చేతికి వచ్చే సమయంలో ఒక్కసారిగా వరుణులు తమ ప్రతాపం చూపడంతో కొందరి రైతుల వడ్లు నీటి పాలు అయ్యాయి అయినా కూడా రైతులు అష్ట కష్టాలు పడి ప్రైవేట్ టాపర్లు తెచ్చి తమ ధాన్యాన్ని ఆరబెట్టారు అట్టి దాన్యం మాచర్కు వచ్చినా కూడా తూకం వేయకపోవడంతో ఆయా గ్రామాల రైతులు ఇబ్బంది పాలవుతున్నారు గత వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు అండ్ ఆర్భాటాలతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు కానీ అట్టి ప్రారంభించడంలో ఉన్న శ్రద్ధ రైతుల వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని పలు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇకనైనా అధికార పార్టీ నాయకులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లను వెంటనే తూకం వేసి వారిని ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుకున్నారు ప్రారంభ దశలోనే ఈ రకంగా ఉంటే మరి రాబోయే రోజుల్లో అసలు అధికార పార్టీ వడ్లనుకుంటుందా లేదా అనే ఆలోచనలో రైతులు పడ్డారు ప్రభుత్వం గతంలో పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత అది బి ఆర్ఎస్ ప్రభుత్వానికే చెందింది అన్నారు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం ఇంతవరకు సమంజసమని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల రైతులమంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయా గ్రామాల రైతులు అంటున్నారు.

---

# ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గింపు - డిపో మేనేజర్ సురేఖ



హత్నూర,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్య క్షేత్రల దర్శనానికి ,విహార యాత్రలకు,వివాహాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించినట్లు నర్సాపూర్ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రేట్లతో పోల్చితే పల్లె వెలుగు బస్సుకు రూ. 11,ఎక్స్ ప్రెస్ బస్సుకు రూ .7, డీలక్స్ బస్సు రూ 8, సూపర్ లగ్జరీ బస్సుకు రూ 6 చొప్పున తగ్గించినట్లు తెలిపారు ఈ సదవకాశాన్ని ప్రయాణికులు విహారయాత్రికులు శుభకార్యాలు చేసే ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

---

# వడ్ల కొనుగోలు వేగం పెంచాలి

**- జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో స్వప్న**







హత్నూర,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో స్వప్న అన్నారు.మంగళవారం దౌల్తాబాద్, మంగాపూర్, దౌలాపూర్,దేవులపల్లి, చందాపూర్,తదితర గ్రామాలను సందర్శించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వారి ధాన్యాన్ని కాంటపెట్టి వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచిని సౌకర్యం గోనే సంచులు హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ ఫర్వీన్ షేక్, డి పి ఎం కొమరయ్య, డిప్యూటీ తహశీల్దార్ దావూద్,ఏటీఎం దేవేందర్, సిసి లు మహేష్, కల్పన, ఐకెపి సిబ్బంది రైతులు తత్తర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయభవన ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

**- ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్**



సదాశివపేట,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : ఈ నెల 8న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ భవన ప్రారంభోత్సవనికి జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల బాంధవులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్ మంగళవారం నాడు ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ శుక్రవారం నాడు పదకొండు గంటలకు హైదరాబాదులోని లకిడికాపూల్ ఆరో అంతస్తు ఆర్బిఐ ఎదురుగా రాష్ట్ర సంఘ అధ్యక్షురాలు కల్వ సుజాత గుప్త ఛైర్పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంగం నాయకులు, కుల బాంధవులు అధిక సాంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

---

# ఘనంగా జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



జిన్నారం,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : మంచి మనసున్న మహారాజు అందరిని ఆప్యాయంగా గొప్ప మనసు చిరునవ్వుతో పలకరించే నిరడంబరుడు ఎదుటి వారి ఇబ్బందిని తన ఇబ్బందిగా భావించే సహృదయుడు జిన్నారం మాజీ ఎంపీపీ డి రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలను తన స్వగృహం వావిలాలలో ఘనంగా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై తన జన్మదినోత్సవని పురస్కరించుకొని ఉమ్మడి జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరై కేకులు కట్ చేయించి శాల్వా పూలమాలతో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

---

# గర్భిణీ స్త్రీలు పిండాభివృద్ధికి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

**- ఆరోగ్య మహిళ స్పెషల్ డ్రైవ్ ఆకస్మిక తనిఖీ**

**- జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో గాయత్రి దేవి**



గుమ్మడిదల,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామాల గర్భిణీ స్త్రీలు పిండాభివృద్ధి చెందడానికి ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారంతో పాటు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ గాయత్రీ దేవి అన్నారు మంగళవారం కానుకుంట, గుమ్మడిదల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ఆరోగ్య మహిళ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ గాయత్రి దేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పిండాభివృద్ధి చెందడానికి రక్తహీనత కలిగిన వారు పౌష్టిక ఆహారంతో పాటు పండ్లు ఆకుకూరలు బీట్రూట్ జ్యూస్ మరియు తురుము ఫ్రై చేసుకుని తీసుకోవాలని సూచించారు మహిళలకు ఏమైనా అనారోగ్య ఇబ్బందులు ఉంటే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నటువంటి డాక్టర్లను సంప్రదించి వారి సూచనలు సలహాలు తీసుకొని పాటించాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాల వాస్తవాలు తెలవడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీల వివరాలు తదితర విషయాలను సంబంధిత డాక్టర్స్ ప్రతిష్య, మధుకర్ లను అడిగి పూర్తి వివరాలను తెలుసుకున్నారు కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ప్రతిమ తో పాటు మెడికల్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

---

# వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





సదాశివపేట,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : మంగళవారం సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ రోడ్ వెంకటేశ్వర కాటన్ మిల్లులో టీజీఐఐసి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమార్, వైస్ ఛైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన్న, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతు సోదరులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ మెదక్ జిల్లా అడ్వైజరీ మెంబర్గా ఎన్నికైన గడ్డం శ్రీనివాస్



నర్సాపూర్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : బిఎస్ఎన్ఎల్, మెదక్ జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గా నన్ను నియమించిన ఎంపీ రఘునందన్ రావు కు ధన్యవాదాలు మరియు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ కి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ అన్న కి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి కి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోద రాజేందర్ కి సీనియర్ నాయకులు పాప రమేష్ గౌడ్ కి మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్ కి మరియు నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు కి కౌన్సిలర్ లు అందరికీ మరియు మండల అధ్యక్షులు అందరికీ మరియు నర్సాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు అందరికీ నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

---

## కులగణన సర్వేలో ప్రజల ఆర్థిక రాజకీయ వివరాల స్వీకరించడం పట్ల ఆంతర్యం ఏమిటో

**- బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్**



గుమ్మడిదల,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణ పేరుతో విడుదల చేసిన పత్రం పలు విషయాల పట్ల తమను ఆశ్చర్యానికి గురిచేసిందని జిల్లా ఓబిసి కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో ప్రజలకు ఇబ్బంది గురి చేసే విషయాలను అడగడం.. ముఖ్యంగా ఆస్తులకు సంబంధించిన విషయాలను రాజకీయపరంగా ఏ పార్టీలో ఉన్నారు పార్టీలో ఉంటే పార్టీలో బాధ్యత ఏమిటి అని అడగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇలాంటి ప్రశ్నలు అడగడంలో ప్రభుత్వం ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కులగన పేరుతో నిర్వహిస్తున్న సర్వేలో కేవలం దానికి సంబంధించిన విషయాలపట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రశ్నలను అడిగే విధంగా సర్వే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీకి బీసీలపై కపట ప్రేమ తప్ప వాళ్ళని ఉద్ధరించే ఉద్దేశం లేదన్నారు గత శాసనసభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ సభలో చెప్పారు, అదేవిధంగా దళిత వర్గాల నుండి, గిరిజన వర్గాల నుండి మైనార్టీ వర్గాల నుండి భారతదేశ అత్యంత ప్రతిష్టాత్మకమైన బాధ్యత రాష్ట్రపతి హోదాలో కూర్చోబెట్టింది ఘనత బీజేపీ పార్టీ కి ఉందన్నారు ఎప్పటికైనా బీసీలకు బీజేపీ పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలిపారు.

---

## హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రిక విడుదల

**- దైవ చింతనే మనసుకు, మనిషికి ప్రశాంతత.**
**- కరపత్రాన్ని విడుదల చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**



సదాశివపేట,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను మంగళవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తన నివాసంలో పులిమామిడి రాజు తన కరకమలములచే ఆవిష్కరించారు. తదుపరి శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ తేది 13-11-2024 బుధవారం నుండి తేది 15- 11- 2024 శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందని, 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, జరుగుతుందని, 15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహా రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు విచ్చేయుచున్నారని తెలియపరిచారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ దైవ చింతన అనేది మనిషికి ఉల్లాసాన్ని, ఆనందాన్ని మరియు భక్తి పరవశాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పత్రికా ముఖంగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న ), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి



గుమ్మడిదల,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండలంలో ఉన్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ఎంపీడీవో ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు తో కలిసి మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మండల స్పెషల్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలున్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు రైతులు ఇబ్బందులు పడకుండా ఆరబెట్టుకున్న వెంటనే వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసే విధంగా చూసుకోవాలని సూచించారు ఏమైనా అనువార్య కారణాలవల్ల ఇబ్బందులు కలిగినట్లయితే మండల సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను మండల వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు ఇప్పుడిప్పుడే ధాన్యం ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నట్లు తెలియజేయడంతో మండలంలో ఉన్నటువంటి అన్ని కొనుగోలు కేంద్రాలలో శరవేగంగా ధాన్యం కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులు పనిచేయాలని సూచించారు కార్యక్రమంలో మండల వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి సీఈవో లక్ష్మణ్ నాయక్ ఏఈఓలు తదితరులు ఉన్నారు.

---

## టీచర్ల సమస్యలపై దశలవారీగా పోరాటాలు చేస్తాం

**- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్**
**- కలెక్టరేట్ ఎదుట టీచర్ల ఆందోళన.. అడిషనల్ కలెక్టర్ కు వినతి**






మెదక్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తెలంగాణ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ విమర్శించారు.టీచర్ల హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. సమస్యలపై దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట టీచర్లు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని 60శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలన్నారు.ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.జీఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. జిపిఎఫ్ పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో 317 విషయంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను బయటపెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, ఆర్వి రామారావు, తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, మహిళా ఉపాధ్యక్షులు మాధవి, రేఖ,సుమతి,విజయ,సంగీత,ప్రశాంత, తపస్ జిల్లా బాధ్యులు వెంకటస్వామి, చక్రవర్తి, కమ్మరి రవీందర్, నరేందర్ గౌడ్,మాధవ రెడ్డి, శ్రీధర్రెడ్డి,కృష్ణమూర్తి,మల్లేష్,ప్రవీణ్, తపస్ అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

---

## ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్**
**- కొత్తపల్లి లో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ**





మెదక్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని, . దాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో 490 సెంటర్లు ప్రారంభించడం జరిగిందని ఇప్పటివరకు 1870 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రవాణా సంబంధిత విషయాల్లో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సన్న, దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను అరికట్టాలి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి**



మెదక్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను అరికట్టాలని, మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.వడ్ల తేమ 17 శాతం కు పెంచాలన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యమును వెంటనే సేకరించి తూకం వేయాలని కోరారు. దాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, అన్నిరకాల మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాలలో కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా చేపట్టాలని, ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలిని పేర్కొన్నారు. అన్ని రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రవాణా చేయాలని, రైస్మిల్లర్లు, రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోని చర్యలు తీసుకోని ట్రక్‌షీట్ అందజేయాలి కోరారు. తడిసిన ధాన్యాన్ని మరియు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జడ్పి వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, పట్టణ కన్వీనర్ ఆంజనేయులు పట్టణ కో కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజు, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజగౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, మెడిశెట్టి.శంకర్, మధు,మోహన్ రాథోడ్, రామచంద్రారెడ్డి, సాయిలు, లింగం ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

---

## గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలపై పోలీసుల దాడులు




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ విశ్వజన్, తన సిబ్బందితో కలిసి ఐఐటి హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్ లపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ప్రభుత్వంచే నిషేదించబడిన గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ లు అమ్ముతున్న 4- పాన్ షాప్ లను గుర్తించి, అట్టి షాప్ యజమానులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, భవిష్యత్తులో తిరిగి ప్రభుత్వ నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ లను అమ్మకుండ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై యస్ - నాబ్ నెంబర్ 8712656777 లేదా డయల్ 100 చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

---

## నారాయణ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**




జిన్నారం,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : జిన్నారం నారాయణ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిన్నారంలో నారాయణ గర్ల్స్ జూనియర్ కాలేజీ క్యాంపస్ లో నిన్న రాత్రి 7 గంటల ప్రాంతంలో వైష్ణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము చదువుతున్న అమ్మాయి ఉరి వేసుకుని చనిపోయిందన్నారు. రెండో ఫ్లోర్లో ఉంటున్న అమ్మాయి , మూడో అంతస్తులో ఉరి వేసుకుని చనిపోవడం పై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. . ఇదంతా జరిగిన కనీసం తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమ్మాయిని హాస్పిటల్ కి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేసరికి అమ్మాయి ప్రాణాలు కోల్పోయిందని, తర్వాత విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయి హాస్పిటల్ తీసుకొచ్చాం రండి అని కళాశాల యాజమాన్యం చెప్పారే తప్ప మరణించింది అని చెప్పలేదు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, కోటి రూపాయలు డిమాండ్ చేస్తూ నారాయణ కళాశాల గేటు ఎదుట ఎస్ఎఫ్ఐ మరియు తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లాలో ఉన్నతాధికారులు తక్షణమే ఆ కళాశాలలో అమ్మాయిలు ఎందుకు చనిపోతున్నారని పూర్తిగా విచారణ జరిపించి నారాయణ గర్ల్స్ క్యాంపస్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు , సంపత్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



నర్సాపూర్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 03వ వార్డ్ యందు రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్ పనులను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పఅశోక్ గౌడ్ ప్రారంభించారు. వార్డ్ కౌన్సిలర్ దావూద్, కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్ , వార్డ్ ఆఫీసర్ రాములు, రణదీప్, సురేష్, రాజు, ఆంజనేయులు, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## టిఈఈ 1104 యూనియన్ జెన్కో కంపెనీ కార్యదర్శిగా యస్ఎచ్ఈయస్ సింగూర్ కు చెందిన దుర్గా అశోక్ వాతాడి ఎన్నిక




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పుల్కల్ లో సోమవా రం రోజున హైదరాబాద్ లోనిర్వహించిన టిఈఈ 1104 యూనియన్ రాష్ట్ర కార్యాలయం నందు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జెన్కో కంపెనీ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుదీర్, అడిషనల్ సెక్రటరీ వరప్రసాద్. గౌరవ సలహాదారులు జనార్దన్ రెడ్డి. పాల్గొన్నారు. ఎన్నికలలో రాష్ట్రం నలుమూలలో విస్తరించిన కెటిపియస్7వ దశ, కెపిటియస్5,6 దశలు, వైటిపియస్ కెటిపిపి, బిటిపియస్, నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం, సింగూర్, నిజాంసాగర్, పెద్దపల్లి, పాలేరు, విద్యుత్ సౌదా(హైదరాబాద్) తదితర ప్రాంతాల నుండి రాష్ట్ర మరియు జెన్కో నాయకులు, ఆర్ పి - ఆర్ యస్ లు డిపి - డియస్ లు మరియు సభ్యులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు. భోజన విరామం ముందు జనరల్ బాడీ నిర్వహించి, విరామం అనంతరం ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా కే.కోటేశ్వరరావు (కేటీపీఎస్ 5,6 దశలు), కార్యదర్శిగా వి.దుర్గా అశోక్ వాతాడి(పోచంపాడు సర్కిల్ సింగూర్), వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం.యాసయ్య (నాగార్జున సాగర్), అడిషనల్ సెక్రటరీగా కుశలవ రెడ్డి(వైటిపియస్) ఎన్నికయ్యారు. ఎన్నికైన నాయకులను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్ష - కార్యదర్శులు వెంకటేశ్వర్లు. సాయిబాబులు మాట్లాడుతూ విద్యుత్ రంగం జన్కోలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలపై ఈ నూతన కమిటీ పూర్తిస్థాయిలో శ్రమించాలని, కార్మిక వర్గానికి నిరంతరం అందుబాటులో ఉంటూ. యూనియన్ లోపేతమే లక్ష్యంగా అందరితో మమేకమై ఇతర సంఘాలకు దీటుగా. ఉద్యోగ సమస్యలు మరియు ఆర్టిజన్ సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలని సూచన చేశారు. అదేవిధంగా జనవరిలో జరగబోయే డైరీ ఇనాగరేషన్ మరియు మార్చిలో జరగబోయే ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమాల విజయవంతానికి తోడ్పాటు అందించాలని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తామని ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆర్టిజన్ ఉద్యోగుల పదోన్నతులు, కన్వర్షన్, ఎపియస్ఈబి రూల్స్ వారికి సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర కమిటీ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తామని జనరేటింగ్ స్టేషన్స్ నందు శాంక్షన్ పోస్టు కొరకు శ్రమిస్తామని మా దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా అవకాశం ఉన్నంత వరకు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలుపుతూమాపై నమ్మకంతో గెలిపించిన నాయకులు, సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగూర్ నుండి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.చంద్రయ్య, రీజనల్ నాయకులు చంద్రశేఖర్, హుస్సేన్ ఖాన్ డివిజన్ నాయకులు ఇక్బాల్, జహంగీర్, అనంత రాములు, సుగుణాకర్, మల్లేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

---

## సొంత జీతం పైసలతో రోడ్డు బాగు చేయించుకున్న యువకులు





కొండాపూర్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : తమ రోడ్డు బాగు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో విసుగు పొంది తమ సొంత జీవితం పైసలతో రోడ్డును బాగు చేయించుకున్న సంఘటన కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే రోడ్డును బాగు చేయాలని అనంతసాగర్ గ్రామంలోని సురేష్ , అతని స్నేహితులు పలుమార్లు అధికారులు దృష్టికి, టీజీఐఐసీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లామని అయినా ప్రయోజనం లేదని వారు భావించి ప్రజా ప్రతినిధులకు కూడా విన్నవించిన పట్టించుకోకపోవడంతో వీళ్ళతో కాదని గ్రహించి తమ సొంత రోజంతా కష్టపడి డ్యూటీకి వెళ్లి నెలసరి జీతంతో వచ్చిన డబ్బులతో సురేష్ అతని స్నేహితులు కలిసి అనంతసాగర్ నుంచి సదాశివపేట వరకు 10 కిలోమీటర్ల రోజంతా నరకయాతన పడి వాహనదారులు తిప్పలు పడుతుండడం చూసి రోడ్డు పక్కన ముళ్లపదలు గుంతలు ఉండడం చూసి వాహనదారులు రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండడం చూసి గ్రహించి బాధపడి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కాకూడదని గ్రహించి మంగళవారం అనంతసాగర్ గ్రామానికి చెందిన యువకులు ముందుకు వచ్చి రోడ్డు ను బాగు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్న ప్రజల బాధలు కష్టాలు చూసి నిత్యం చూసి చలించిపోయిన అనంతసాగర్ కు చెందిన సురేష్ అతని స్నేహితులు వసీం రియాజ్ లు రోడ్డును బాగు చేసేందుకు నడుం బిగించారు. సొంత డబ్బులు లక్ష రూపాయలు సురేష్ సమకూర్చగా వసీమ్ రియాజ్ ను నిత్యం జెసిబిలు ట్రాక్టర్లతో చదివించేసి రోడ్డుపై గుంతలను పూడ్చివేయించి బాగు చేశారు. రోడ్డు పక్కన ఉన్న పొదలను చెత్తను తొలగించి రోడ్డుపై గుంతల్లో మొరం పోయించి రోడ్డును బాగు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు కళ్ళు తెరిచి కొండాపూర్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని గ్రామాలలో రోడ్లను పరిశీలించి ప్రతి ఒక్క గ్రామానికి సంబంధించిన గ్రామానికి నిధులు కేటాయించి మళ్లీ కొత్తగా రోడ్లు వేయాలని కొండాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి
- కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి
- నాదులాపూర్ శివారులో వరి కోత పనులు పరిశీలించిన కలెక్టర్
-డాకూర్ ,నాదులాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను , ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు ఆరుగాలం శ్రమించి తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం అందోల్ మండలం ,డాకూర్ ,నాదులాపూర్ లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఐ కె పి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాదులాపూర్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సీరియల్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. చివరి గింజ వరకు కొనాలని అధికారులను ఆదేశించారు .కొనుకోలు కేంద్రాలవద్ద నిర్వహణ దారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు .ఈ సందర్భంగా గ్రామ శివారు లో హార్వెస్టర్ సహాయంతో నిర్వహిస్తున్న వరి కోత పనులను కలెక్టర్ పరిశీలించారు . హార్వేస్టర్ తో వరికొస్తున్న పొలం లోకి దిగి వరి కోతవిధానాన్నిపరిశీలించారు. వరి కోత యంత్రం వేగం (ఆపీయం) ఎంత పెట్టి వరి కోస్తున్నారని యంత్ర యజమానిని ప్రశ్నించారు ? కోత సమయంలో మిషన్ ఆర్పిఎం 18 కన్నా ఎక్కువ ఉండేలా చూడాలని తద్వారా రైతుల ధాన్యంలో తాలు చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చే అవకాశం రైతులకు సూచించరారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మధ్యాన్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహారంలో పోషకవిలువలను పరిగణం లోకి తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు . ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ఉపాధ్యాయుల విద్యా ప్రమాణాలు పై అవగాహన కల్పించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి , అదనపు పి డి డి ఆర్ డి ఓ జంగారెడ్డి , ఐ కే పి సిబ్బంది పాల్గొన్నారు



## విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

- తల్లి దండ్రుల సమావేశంలో సంక్షేమాధికారి కృష్ణవంశీ



రాయికోడ్,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ఎస్సి వసతి గృహం నందు ఉపసంచాలకుల ఆదేశానుసారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం గృహ సంక్షేమాధికారి కృష్ణవంశీ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం యందు ప్రభుత్వం వసతి గృహ విద్యార్థుల కాస్మొటిక్, డైట్ చార్జీలను నవంబర్ మాసం నుండి పెంచిన విషయం తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు అందించే సౌకర్యాలు మరింత మెరుగు పరుచుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలపడం జరిగింది. వసతి గృహంలో ఉన్న రిపేర్ పనులను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ప్రభుత్వం అందజేస్తున్న ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని దానికి కులము,ఆదాయం మరియు బ్యాంకు ఖాతా పుస్తకము ఇచ్చినైట్లితే ఉచితంగా దారఖాస్తు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థుల కనీస సామర్థ్యల గురించి తెలుసుకోవడం గురించి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వసతి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెపొదించుటకు కృషి చేయడం జరుగుతుంది అని, పిల్లలను ప్రతి పండుగ అని శుభాకార్యము అని తీసుకోని వెళ్ళవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అదే మాదిరిగా వారికి సెల్ ఫోన్ ఇవ్వవద్దని దాని వల్ల పిల్లలు పెడదారి పడుతున్నారని చెప్పడం జరిగింది. మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ చార్జీల పెంపు పట్ల విద్యార్థుల, తల్లిదండ్రులు సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు.ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు, ట్యూటర్స్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## బోఘా బండార్ మ్రొక్కుబడి తీర్చుకున్న తండావాసులు

కంగ్టి,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి పరిధిలో, వాచ్చు నాయక్ తండ, తాండవాసులు, బోఘా బండార్ నిర్వహించారు, ఈ కార్యక్రమాల్లో, డి సి సి, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా తాండవాసుల పిలుపుమేరకు పాల్గొన్నారు, కార్యక్రమాల్లో జెడ్ పి టి సి సర్దార్.మాజీ, యువ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. మై పతి. తెలంగాణ కెరటం విలేఖరి పరుశురాం. తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో అక్టోబర్ నెలలో 836 ప్రసవాలు



సంగారెడ్డి,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో అక్టోబర్ నెలలో836 మంది మహిళల పసవాలు జరిగాయని వివిధ సేవలు అందించడానికి గాను రాష్ట్ర వైద్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వివిధ సౌకర్యాలు ఏర్పాట్లు చేయడానికి వారి సహాయ సహకారాలతో సిబ్బంది ఇన్ని ప్రసవాలు చేయగలిగారని వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ మంగళవారం వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ప్రసవాలను ఎల్ ఎస్ సి ఎస్ ఎస్ ద్వారా 377 మందికి జరిగినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి ఇతర జిల్లాల నుండి మహిళల సైతం ప్రసవాలు ఇక్కడికి వస్తున్నారని అన్నారు. మహిళలకు ప్రసవాల సమయంలో ఉండే వివిధ ఇబ్బందులను సైతం కష్టమైన ప్రసవాలు సైతం ఎంతో శ్రమతో కూడిన పని అయినా సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశా లలో జిజిహెచ్ సిబ్బంది అందిస్తున్న సేవలకు సంగారెడ్డి తరఫు న సంబంధిత వైద్యులకు ఆర్ ఎం ఓ లకు,నర్సింగ్ సిబ్బందికి పారామెడికల్ సిబ్బంది బాధ్యత యుతంగా విధులు నిర్వహిస్తున్నందున వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ప్రశంసించారు.

## కురుమ కుల సోదరులంతా బీసీ (బి) అని కుల గణనలో రాయండి



సదాశివపేట,నవంబర్ 06 ( మెతుకు సీమ న్యూస్) : 6 తేది బుధవారం నుండి జరగబోయే కులగనన కార్యక్రమంలో మన కుల సోదరులు ప్రతి ఒక్కరు కూడా కుల గణన కార్యక్రమంలో పాల్గొని మన కులం పేరు అడిగిన సమయంలో బీసీ బి కురుమ అని స్పష్టంగా రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం.కొందరు పేరు పక్కన యాదవ్ అని రాసుకోవడంతో కురుమ జనాభా సరైన సంఖ్య రావడం లేదు,అదే మాదిరిగా బీసీ బి లో ఉన్న మనము బీసీ డి లోకి వెళ్ళవలసి వస్తుంది,కావున ప్రతి ఒక్కరు కూడా ఇది మంచి అవకాశం గా భావించి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు కూడా కురుమ బీసీ బి అని రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం. కొంతమంది ఉన్ని గొల్ల గా పిలువబడే వారు, మరి కొందరు పత్తి గొల్ల అని పిలువబడే వారు కూడా ప్రతి ఒక్కరు కూడా కురుమ కిందికే వస్తారు.ఉన్నిగొల్ల పత్తి గొల్ల అని పిలిచేవారు వారి కులవృత్తి గొర్రెలు, మేకలు కాపరులు వారి మహిళలు ఎడమ కొంగు వేస్తారు, మరి యాదవులు అని పిలువబడే వారు ఎర్రగోళ్ల వారు మాత్రమే యాదవులు వారి కులవృత్తి ఆవులు బర్రెలు కాపరులు. యాదవ మహిళలు కుడి కొంగు వేస్తారు మరి మనము కురుమ జాతి లో పుట్టి యాదవ పేరు ఎందుకు చెప్పుకోవాలి మన అమ్మ నాన్న పేరు కాకుండా పక్కవారి పేరు చెప్తే ఎలా ఉంటది, దయచేసి మనందరం కూడా అర్థం చేసుకొని మన కులం పేరు తప్పు చెప్పకుండా సరైన కులాన్ని చెప్పి, సర్వే కి వచ్చే వారికి కూడా సహకరించి మన జనాభాను కూడా సరైన సంఖ్య చూపించవలసిన అవసరం ఉంటుంది. కావున మనం రాయించే సమయంలో అందరం కూడా గుర్తించుకొని బీసీ బి కురుమ అని రాయించవలసిందిగా మండల కురుమ సంఘం అధ్యక్షులు గా తెలుపడం జరుగుతుంది.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com